ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.03.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో ఈసారి ఆప్ కీ బార్ చార్ సౌపార్ నినాదం వినిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఈరోజు నాగర్ కర్నూల్ విజయ సంకల్ప సభలో అన్నారు.
2. 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ మధ్యాహ్నం ప్రకటించనుంది.
3. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితను , ఢిల్లీ లోని ప్రత్యేక కోర్టులో ఈ ఉదయం హాజరుపరిచారు.
4. రాష్ట్రంలో ఎల్లుండి నుంచి పదోతరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు అధికారులు తెలిపారు.

**PM NAGAR KURNOOL VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొద్దిసేపటి క్రితం నాగర్ కర్నూల్ లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ప్రసంగించారు. తెలంగాణ లో ఆప్ కీ బార్ చార్ సౌపార్ అనే నినాదం కొనసాగుతోందని, తెలంగాణాలో కూడా బిజెపి గాలి వీస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీల మధ్య నలిగిపోయిందని, ఇంత వరకూ జరగవలసినంత అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. బిజెపిని గెలిపిస్తే , తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి ఇతర రాష్ట్రాల అభివృద్ధితో సమానంగా జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాలలో తమ ప్రభుత్వ పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని ప్రధానమంత్రి తెలిపారు. మోదీ గ్యారంటీ పేరుతో పలు పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ప్రధానమంత్రి తెలిపారు. మోదీ ఒకసారి గ్యారంటీ ఇస్తే అది అమలు జరిగి తీరుతుందని అన్నారు. నల్లగొండ, నాగర్

కర్నూలు, మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గాల నుంచి తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ప్రధానమంత్రి సభకు పరిచయం చేశారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి , పార్టీ నాయకులు ఈ సభలో పాల్గొన్నారు.

- ఎన్ ఎస్ డి

కవిత – కోర్టు :

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితను , ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈ ఉదయం హాజరుపరిచారు. అంతకు ముందు ఆమెకు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబిఐ ప్రత్యేక న్యాయస్థానంలో కవిత తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ, దర్యాప్తు సంస్థ, సుప్రీంకోర్టుకు గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి అరెస్టు చేసిందని తెలిపారు. ఈడీ సమన్లు ఇచ్చినప్పుడు గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని పేర్కొన్నారు.. కాగా కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి.

- ఎన్ ఎస్ డి

## Election Commission

2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఈరోజు ప్రకటించనుంది.
ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఎన్నికల షెడ్యూలును ఈ మధ్యాహ్నం విడుదల చేయనుంది.
లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా కమిషన్ ప్రకటించనుంది. ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16వ తేదీతో ముగియనుంది. 2019లో ఏప్రిల్, మే నెలల్లో ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఈసారి కూడా ఏప్రిల్ , మే నెలల్లో పలు దశల్లో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

-ఎన్ ఎస్ డి

కవిత-నిరసన:

శాసన మండలి సభ్యురాలు కల్వకుంట కవిత అరెస్టు ను వ్యతిరేకిస్తూ వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తా లో , ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం

చేపట్టారు.  నల్లగొండ జిల్లా వ్యాప్తంగా   అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి బిఆర్ ఎస్ కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు..

—పిటిసి, వనపర్తి, నల్లగొండ.

Comittee:

రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఉద్యోగ   సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల ను పరిశీలించిన  ముఖ్యమంత్రి  ఈ కమిటీని నియమించాలని     నిర్ణయించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నేతృత్వంలో పనిచేసే ఈ   కమిటీలో రిటైర్డ్   ప్రొఫెసర్  కోదండరాం , ఐఎఎస్ అధికారి దివ్య సభ్యులుగా  ఉంటారు.

--ఎం.ఎస్.ఎల్

Vice President HYD:

ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు హైదరాబాదులో పర్యటించనున్నారు. కన్హా శాంతి వనంలో అంతర్జాతీయ ఆధ్యాత్మిక        మహోత్సవ కార్యక్రమాలలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు.

ఎన్.ఎస్.డి

Mid Maner:

బోయినపల్లి మండలం మన్వాడ వద్ద గల   మిడ్ మానేరు  - శ్రీ రాజారాజేశ్వర  జలాశయం  ప్రాజెక్టు నుంచి  LMD  కి నీటి విడుదల కొన సాగుతోందని  , ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు 15 గేట్ల ద్వారా LMD కి 3,500 క్యూసెక్కులు, కుడికాల్వ ద్వారా 550 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా  10 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం మిడ్ మానేరు ప్రాజెక్టులో 10.88 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల

Khammam:

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పక్కా రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే 70 కోట్ల రూపాయల విలువ చేసే రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ పక్కా రహదారి నిర్మిస్తామన్నారు.

పిటిసి, ఖమ్మం

Nirmal election preparations:

రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. , ఎన్నికల షెడ్యూల్ రానున్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పలు ఇతర అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి వాహనాలు సీజ్ చేసి , వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించాలని సూచించారు.

-పిటిసి,నిర్మల్

Warangal -election preparations

త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని వరంగల్ డి ఆర్ డి ఓ కార్యాలయంలో స్వీప్-2024 పై ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా నోడల్ అధికారి భాగ్య లక్ష్మి ఓటరు చైతన్యం పై అవగాహన కలిగించారు. ఎన్నికల నియమావళి , ప్రక్రియ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

--పిటిసి, వరంగల్

SANGAREDDY

సంగారెడ్డి జిల్లా కేతకి సంగమేశ్వర శివాలయాన్ని , కేంద్ర సహాయ మంత్రి భగవంతు కుబా నిన్న దర్శించుకున్నారు. అమృత గుండంలోని జల లింగానికి ఆయన అభిషేకం చేశారు

గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి అభిషేకం కుంకుమార్చన చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

---పిటిసి, సంగారెడ్డి

IIT-HYD VISIT

భారతదేశ సాంకేతిక, నూతన ఆవిష్కరణలను పరిశీలించడానికి జపాన్ కు చెందిన 26 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందం ఐఐటి హైదరాబాదును నిన్న సందర్శించింది. ఇండియన్ జపాన్ భాగస్వామి ఎంతో చేపట్టిన పలు ప్రాజెక్టులను వీరు పరిశీలించారు. ఐఐటి హైదరాబాద్ నూతన సాంకేతిక ఆవిష్కరణల పై ఐఐటి డైరెక్టర్ బిఎస్ మూర్తి వివరించారు. జైకా 2.0 స్నేహపూర్వక ప్రాజెక్టును ఈ బ్రుందం పరిశీలించింది.

--పిటిసి, సంగారెడ్డి

Funds to Colleges:

రాష్ట్రంలో షెడ్యూలు కులాలకు చెందిన రెండు గురుకులాల భవనాలకు రాష్ట్రప్రభుత్వం 45 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఇందులో వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎస్.సి జూనియర్ గురుకుల బాలుర కళాశాలకు 25 కోట్ల రూపాయలు , నారాయణపేట జిల్లా మద్దూరు ఎస్.సి.గురుకుల జూనియర్ కళాశాలకు 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈమేరకు ఎస్.సి. సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు.

--డెస్క్

PM –Surya Ghar:

ప్రధానమంత్రి -సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన ‘ పథకం కింద కోటి గ్రుహాలకు పైగా నమోదు కావడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుంచి ఈ రిజిస్ట్రేషన్లు వెల్లువెత్తుతున్నట్టు ప్రధానమంత్రి సామాజిక మాధ్యమం వేదికగా తన సంతోషాన్ని ఈరోజు ప్రజలతో పంచుకున్నారు.

--NSD